# బంగారు బతుకమ్మ
# అందంగా మురిసె !

- ఎనిమిది రోజుల 'పూల పండుగ' షురూ..
- తొలిరోజు ఎంగిలి 'పూల బతుకమ్మ' సందడి
- ఊరూరా బతుకమ్మను ఎత్తుకున్న ఆడబిడ్డలు
- నదులు, చెరువులు, వాగుల వద్ద గౌరమ్మకు పూజలు


మహిళలతో బతుకమ్మ ఆడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్


ఇల్లెందు రూరల్ : బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ


మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర






ఖమ్మం నగరంలో..


సారపాక : బతుకమ్మ వద్ద మహిళలు


ఖమ్మం నగరంలో..


కొత్తగూడెం మధురబస్తీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఖమ్మం నగరంలో..


కొత్తగూడెం రైతుబజార్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



## దళితబంధుతో జీవితం బారింది..



మా కుటుంబానికి దళితబంధు వర్తింపజేసి సీఎం కేసీఆర్ దేవుడిగా మారారు. నాడు నేను రోజూ కూలికి వెళ్లి తీసుకున్న కూలీతో కుటుంబాన్ని వెళ్లదీసుకునేవాళ్లం. ఒక రోజు కూలి దొరికితే మరో రోజు కూలి దొరికేది కాదు. కుటుంబ పోషణ భారంగా ఉండేది. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న దళితబంధు పథకం గురించి తెలుసుకున్నాం. మా మండలం పైలట్ పథకం కింద ఎంపికైందని తెలిసి సంబురపడ్డాం. పథకంలో భాగంగా మేము రూ.10 లక్షల విలువైన టెంట్‌హౌస్ యూనిట్ మంజూరైంది. ఇప్పుడు మా కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నది. మా కుమార్తె పెండ్లికి కల్యాణలక్ష్మి సొమ్ము కూడా అందింది. బతకడమే కష్టమనుకుంటున్న సమయంలో సీఎం కేసీఆర్ దేవుడిగా వచ్చి మాకు దళితబంధు యూనిట్ అందించారు. యూనిట్‌తో మా జీవితం మారింది.

**– కమతం విజయనిర్మల, దళితబంధు లబ్ధిదారు, ప్రొద్దుటూరు, చింతకాని మండలం**



## దళితబంధు ఆదెరువైంది..

మా కుటుంబానికి దళితబంధు ఆదెరువుగా నిలిచింది. నా భర్త సుతారి పనికి, నేను కూలి పనులకు వెళ్లే దానిని. వచ్చిన అరకొర కూలీతో భార్యాభర్తలిద్దరం ఇద్దరు అమ్మాయిలు చదివించేవాళ్లం. మాకు దళితపథకంలో భాగంగా రూ.10 లక్షలు మంజూరయ్యాయి. అధికారులు మాకు వస్త్ర దుకాణం, బ్యూటీపార్లర్ యూనిట్లు మంజూరు చేశారు. నేను వస్త్ర దుకాణం, మా కుమార్తె బ్యూటీపార్లర్ నడుపుతున్నది. దళితబంధు పథకంతో మా లాంటి ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయి.

**– ముళ్లగిరి శ్యామల, దళితబంధు లబ్ధిదారు, ప్రొద్దుటూరు, చింతకాని మండలం**

## పింఛనే ఆధారం



గత ప్రభుత్వాల హయాంలో వృద్ధులకు ఎంత పింఛన్ వచ్చిందో యాదికి లేదు. తెలంగాణ వచ్చినంకనే పింఛను గురించి తెలిసింది. ప్రస్తుతం నాకు నెలకు రూ.2,016 పింఛను అందుతున్నది. పెన్షన్ వచ్చిన మొదటిరోజే నేను పోస్టాఫీసులో రూ.500 దాచుకుంటున్నాను. రూ.500 మందులకు వాడుతున్నాను. మిగిలిన రూ.వెయ్యి ఇంటి ఖర్చులకు ఉపయోగిస్తున్నాను. నాకు పింఛనే ఆధారం. పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సార్‌కే నేను ఓటు వేస్తాను.

**వాసం చిట్టెమ్మ, పింఛనుదారు, టేకులపల్లి**

## పోడు గోస తీరింది..



మేము ఎన్నో ఏళ్లుగా పోడు వ్యవసాయం చేస్తున్నాం. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ చొరవ తీసుకోవడంతో మా గోస తీరింది. గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. పోయాయి. కానీ ఎవరూ పోడు రైతుల సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదు. స్వరాష్ట్రం వచ్చాక పోడు రైతుల సమస్యలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిచ్చింది. మాకున్న 5 ఎకరాలకు పోడు పట్టా అందింది. పట్టా రావడంతో మాకు రైతుబంధు, రైతుబీమా పథకాలు వర్తిస్తాయి.

**– బాణావత్ నాగమ్మ, పోడు రైతు, అంజనాపురం, బూర్గంపహాడ్ మండలం**

## పథకాలు వర్తిస్తున్నాయి..



మేము ఎన్నో ఏళ్లుగా పోడు వ్యవసాయం చేస్తున్నాం. గతంలో బిక్కుబిక్కుమంటూ సాగు చేశాం. మేం రెండెకరాల భూమిని సాగు చేస్తున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ దేవుని రూపంలో వచ్చి మాకు పోడు పట్టాలిచ్చారు. మా జీవితాల్లో వెలుగులు నింపారు. ఇక ఎవరికీ భయపడకుండా భూ యజమానులుగా వ్యవసాయం చేసుకుంటాం. మాకిప్పుడు ప్రభుత్వ పథకాలు వర్తిస్తున్నాయి. మొత్తానికి మా కోరిక నెరవేరింది.

**– కాంతమ్మ, పోడు రైతు, టేకులచెరువు, బూర్గంపహాడ్ మండలం**

## సీఎం కేసీఆర్ మేలును మరువలేం..




తెలంగాణ వచ్చాకే మా సమస్యలన్నింటికీ పరిష్కారం దొరికింది. సీఎం కేసీఆర్ చొరవతో పోడు రైతుల కల నెరవేరింది. గిరిజనులు పోడు చేస్తున్న క్రమంలోగతంలో మాపై దాడులు జరిగేవి. ఎంతో గోసపడ్డాం.సీఎం కేసీఆర్ చొరవ తీసుకుని మాకు పోడు పట్టాలు అందించారు. దీంతో దాడుల నుంచి పోడు రైతులకు విముక్తి లభించింది. సీఎం కేసీఆర్ చేసిన మేలును పోడు రైతులు ఎన్నటికీ మరువలేరు. మేము ఏడెకరాలు పోడు చేస్తున్నాం. సదరు భూమికి మాకు పట్టా అందింది. రైతుబంధు అందుతున్నందుకు సంతోషంగా ఉంది.

**– పోలెబోయిన చిన్నమ్మ, పోడు రైతు, అమరవరం, పినపాక మండలం**


బూర్గంపహాడ్‌లో పోడు రైతులకు పోడు పట్టాలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు (ఫైల్)


ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే(ఫైల్)

# ఆమెకు ఆలంబన



**మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యం**

**వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలనెలా 'ఆసరా'**

**పేదింటి ఆడబిడ్డల వివాహాలకు 'కల్యాణలక్ష్మి'**

**మహిళల పేరిటే 'గృహలక్ష్మి', 'డబుల్ బెడ్‌రూం', 'జీవో 58' పట్టాలు**

**దళితబంధు, స్త్రీనిధి, డ్వాక్రా రుణాలతో స్వయం ఉపాధి**

**పట్టా పొందిన ప్రతి మహిళా రైతుకు 'రైతుబంధు', 'రైతుబీమా'**

**సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుకొంటున్న అతివలు**

**ఖమ్మం, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ ప్రతినిధి):** స్వరాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ మహిళల అభ్యున్నతి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారు. వారి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ప్రతిష్ఠాత్మకంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం అమలు చేస్తున్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధురాళ్లు, దివ్యాంగులైన మహిళలకు నెలనెలా ఆసరా పింఛను, సొంత జాగా ఉన్న వారికి మహిళల పేరిట గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందిస్తున్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను గృహిణులకే అప్పగిస్తున్నారు. దళితబంధు పథకం ద్వారా కూడా ఎంతో మంది మహిళలు యూనిట్లు ఏర్పాట్లు చేసుకున్నారు. సొంతంగా వాటిని నడపుకొంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారు. స్త్రీనిధి, డ్వాక్రా రుణాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు చేయూతనిస్తున్నారు. ప్రభుత్వ స్థలాల్లో సుదీర్ఘకాలం నుంచి నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా 58 జీవో తీసుకువచ్చి పట్టాలు అందించారు. రైతుబంధు పథకంలో భాగంగా మహిళా రైతుల ఖాతాల్లోనూ ఏటా రెండు సీజన్లలో సొమ్ము జమ అవుతున్నది. పోడు చేసుకుంటున్న ఎంతో మంది మహిళా రైతులకూ పోడు పట్టాలు అందాయి. పట్టా పొందిన మహిళా రైతులందరికీ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా పథకాలను వర్తింపజేస్తున్నది. ఇలా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పింఛన్లు, రుణాలు అందుకున్న ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎంతోమంది మహిళలు లబ్ధిపొందుతున్నారు. సీఎం కేసీఆర్ తమను ఆదుకున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారుల అభిప్రాయాలు వారి మాటల్లోనే తెలుసుకుందామా..!

## కేసీఆర్ వృద్ధులను కాపాడుతున్నడు..



వృద్ధాప్యంలో దిక్కు ముక్కు లేక ఇబ్బంది పడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.2 వేలు పెన్షన్ ఇస్తున్నది. ఆ పింఛన్‌లో నేను నెలకు రూ.500 దాచుకుంటున్నాను. కొంత డబ్బును మందులకు ఖర్చు చేస్తున్నాను. సీఎం కేసీఆర్ పెద్ద దిక్కులా మమ్మల్ని కాపాడుతున్నడు. గతంలో ఏ ప్రభుత్వమూ వృద్ధులకు ఇంత పింఛను ఇవ్వలేదు. మాకు ముఖ్యమంత్రి కేసీఆర్ దేవుడు లాంటివాడు.

**– మాదాసు లింగమ్మ, పింఛనుదారు, టేకులపల్లి**

## కల్యాణలక్ష్మి సొమ్ము వరం..



మాది పేద కుంటుంబం. నా భర్త కార్పెంటర్‌గా పని చేసి కుటుంబాన్ని పోషించేవాడు. మాకు ఇద్దరు కుమార్తెలు. ఆయన 2016లో అకాల మరణం చెందారు. భర్త చనిపోయే నాటికి కుమార్తెలిద్దరూ చిన్నపిల్లలు. నేను టైలరింగ్ చేస్తూ ఇద్దరు పిల్లల బాగోగులు చూసుకున్నాను. 2022లో పెద్ద కుమార్తె పెండ్లి చేశాను. తర్వాత మాకు కల్యాణలక్ష్మి సొమ్ము అందింది. ఆ సొమ్ముతో పెండ్లి అయిన ఖర్చులు తీర్చుకున్నాను. ఎలాంటి పైరవీలు లేకుండా మాకు కల్యాణలక్ష్మి అందింది. పెదింటి ఆడపిల్లల వివాహానికి కల్యాణలక్ష్మి సొమ్ము వరం.

**– కంది అనూష, లబ్ధిదారు, కూసుమంచి**

## ధైర్యంగా వ్యవసాయం చేసుకుంటున్నాం..



మేం ఎకరా పోడు చేసుకుంటున్నాం. గతంలో మేం పోలీసు, ఫారెస్టు అధికారుల నుంచి దాడులను ఎదుర్కొన్నాం. భయం భయంగా వ్యవసాయం చేసేవాళ్లం. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో గిరిజనులందరికీ పోడు పట్టాలు వచ్చాయి. ఇప్పుడు ధైర్యంగా వ్యవసాయం చేసుకుంటున్నాం.

**– తాటి లక్ష్మీభాయి, పోడు రైతు, తుమ్మలచెరువు, అశ్వాపురం మండలం**


## పోడు రైతు కష్టాలను గుర్తించిన దేవుడు కేసీఆర్..



మేము ఎన్నో ఏళ్ల నుంచి పోడు సమస్యతో ఇబ్బంది పడ్డాం. పట్టాలు ఇప్పించమని గతంలో ఎంతో మందికి మొరపెట్టుకున్నాం. అయినా ఫలితం లేదు. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ సార్ మా కష్టాలను గుర్తించారు. పట్టాలు అందించి పోడు రైతులకు దేవుడయ్యారు. పోడు భూములకు పట్టాలు అందడంతో గిరిజనులు ఎంతో ఆనందిస్తున్నారు.

**– ఊకే చిన్నక్క, పోడు రైతు, కన్నాయిగూడెం, కరకగూడెం మండలం**

## చాలా సంతోషంగా ఉంది..



మేము ఇల్లు కట్టుకుని ఎన్నో ఏళ్లయింది. మా ఇంటికి పట్టాలేదు. పట్టాలు ఇప్పించాలని గతంలో ఎన్నోసార్లు ఎంతోమందిని అడిగాం. కానీ పట్టా రాలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మాకు ఆశలు వచ్చాయి. సీఎం కేసీఆర్ మా కోసం ప్రత్యేక జీవో ఇచ్చి మాకు పట్టా వచ్చేలా చేశారు. సీఎం కేసీఆర్ మమ్మల్ని దేవుడిలా ఆదుకున్నారు. అందుకు మా చాలా సంతోషంగా ఉంది.

**– సత్తెనపల్లి శేషుకుమారి, లబ్ధిదారు, జలగంనగర్, సత్తుపల్లి మండలం**

## సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం



మాది నిరుపేద కుటుంబం. దంపతులిద్దరం కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నాం. 12 ఏళ్ల నుంచి మేం రేకుల ఇంటిలోనే ఉంటున్నాం. చాలీ చాలని కూలితో బతుకుతున్నాం. మా చిరకాల కోరిక సొంత ఇల్లు కట్టుకోవడం. సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిసి మేము దరఖాస్తు చేసుకున్నాం. మాకు పథకం మంజూరైంది. ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ మాకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. దీంతో మా ఆనందానికి అవధుల్లేవు. మా కోరిక నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. సీఎం కేసీఆర్ సార్ ఎప్పటికీ రుణపడి ఉంటాం.

**– చీమల శ్రావణి దంపతులు, కోయగూడెం, టేకులపల్లి మండలం**

## నచ్చిన విధంగా ఇళ్లు కట్టుకోవచ్చు..



సీఎం కేసీఆర్ సార్ మాటంటే మాటే. జాగా ఉంటే చాలు ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇస్తామని గతంలో ఎప్పుడో ప్రకటించిన హామీని నెరవేర్చారు. అన్నట్లుగానే గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారు.మాకున్న జాగాకు మాకు పథకం మంజూరైంది. ఇటీవల మాకు గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందాయి. ఇప్పటివరకు ఎండకు వానకు తట్టుకుంటూ చాలీ చాలని ఇంట్లో ఉంటున్నాం. గృహలక్ష్మి సొమ్ము అందితే ఇక మేము స్లాబ్ వేసుకుంటాం. నచ్చిన విధంగా ఇల్లు కట్టుకుంటాం.

**– గుగులోత్ రాధిక, లబ్ధిదారు, శ్రీనగర్, లక్ష్మీదేవిపల్లి మండలం**

## మళ్లీ కేసీఆర్ సారే రావాలి..



తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ గూడు లేని పేదల గురించి ఆలోచిస్తున్నారు. ఇప్పటికే ఎంతోమందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చి సొంతింటి కలను సాకారం చేశారు. గృహలక్ష్మి పథకం ద్వారా సొంత జాగా ఉన్న వారికి రూ.3 లక్షలు అందిస్తామని ప్రకటించి అన్న విధంగానే లబ్ధిదారులకు అందిస్తున్నారు. దీనిలో భాగంగానే ఇటీవల మాకు గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందాయి. సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది.

**– వాసం శిరీష దంపతులు, అంబేద్కర్‌నగర్, చుంచుపల్లి మండలం**


## సీఎం కేసీఆర్ కుటుంబానికి పెద్ద దిక్కయ్యాడు



నా భర్త ఎన్నో ఏళ్ల క్రితం మృతిచెందాడు. నేను ఆ పనీ ఈ పని చేసుకుంటూ ఇద్దరు పిల్లలను పెంచుతున్నాను. వారి చదివిస్తున్నాను. నా కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత దళితబంధుకు నన్ను ఎంపిక చేసింది. రూ.10 లక్షల యూనిట్‌లో భాగంగా నేను కారేపల్లిలో భోజనం హోటల్ పెట్టాను. హోటల్ మంచిగా నడుస్తున్నది. కుటుంబం ఇప్పుడిప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నది. మా కుమార్తెను డిగ్రీ, కుమారుడిని ఇంటర్మీడియట్ చదివిస్తున్నాను. దళితబంధు పథకంతో మా కుటుంబం బాగుపడింది. సీఎం కేసీఆర్ కుటుంబానికి పెద్ద దిక్కయ్యాడు.

**– పప్పుల నిర్మల, దళితబంధు లబ్ధిదారు, కారేపల్లి**


## సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం..



మేం ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నాం. మా ఇంటికి పట్టా ఇవ్వాలని గతంలో ఎంతో మందిని అడిగాం. ఎవరూ పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాకోసం 58 జీవో తీసుకొచ్చి ఇంటి పట్టాలు మంజూరు చేశారు. ఇటీవల మేము ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నుంచి పట్టా తీసుకున్నాం. మా చిరకాల కోరిక నెరవేర్చినందుకు సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

**– చేపలమడుగు ప్రియంవద, లబ్ధిదారు, గాంధీనగర్, సత్తుపల్లి**

## నాడు భయం భయం.. నేడు భరోసా..



మేం చాలా ఏళ్ల క్రితమే ఇల్లు కట్టుకున్నాం. కానీ పట్టాలేదు. దీంతో భయం భయంగా బతికాం. పట్టా ఇవ్వాలని ఎంత మందిని కలిసినా ప్రయోజనం లేకపోయింది. తెలంగాణ వచ్చిన తర్వాతే మా సమస్యక పరిష్కారం దొరికింది. ప్రభుత్వం మాకోసమే 58 జీవో తీసుకొచ్చి ఇంటి పట్టాలు అందించింది. ఇప్పుడు మాకు భరోసాగా ఉంది. ముఖ్యమంత్రి కేసీఆర్ దయతోనే మాకు పట్టావచ్చింది. ఇటీవల ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేతులమీదుగా మేం పట్టా అందుకున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ చల్లగా ఉండాలి.

**– సిద్దిన ఆదెమ్మ, లబ్ధిదారు, గంగారం, సత్తుపల్లి మండలం**